విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేదీ.19-11-2017.

# "యానివర్శరీ రన్" ను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్

దైనందిన చర్యల్లో పరుగు ఆవశ్యకతలను తెలియజేస్తూ శ్రీ మణిదీపక్, ఫౌండర్ వారి ఆధ్వర్యంలో ది. 19.11.17న నిర్వహించిన విజయవాడ యానివర్శరీ రన్‌ను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద నిర్వహించిన రన్ నందు అధిక సంఖ్యలో పిల్లలు, యువతి, యువకులు, వృద్దులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన పోలీస్ కమీషనర్ తొలుత పరుగులో పాల్గొనే వారికి ఉత్సాహాన్ని కలుగజేస్తూ పరుగును ప్రారంభించడం జరిగింది. అనంతరం శారీకర వ్యాయామం వలన కలిగే ఆరోగ్యం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ నిర్వహించిన సైకిల్ ర్యాలీలో నగర పోలీస్ కమీషనర్ గారు పాల్గొన్నారు.

కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ కమీషనర్ శ్రీ జి.నివాస్, విజయవాడ నగర మేయర్ శ్రీ కోనేరు శ్రీధర్, లా & ఆర్డర్ 1 డిసిపి, శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, కార్యక్రమం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --